
# అదండీ సంగతి

— శ్రీకాంత్



గురునాధం ఒక ప్రైవేట్ కంపెనీలో క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. ఆరోజు ఉదయమే కంగారుగా లేచి హడావుడిగా తయారై పోతున్నాడు.

అతని భార్య కమల కంగారుగా అతని కాళ్ళ మధ్యలో పడి బోర్లా పడిపోయింది. ఈ హడావుడంతా దేనికనుకుంటున్నారా ఇంక దేనికి గురునాధం ఆఫీసుకి తయారవుతున్నాడు.

గురునాధం ఆ ముందురోజే హైదరాబాదుకి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు. మొదటి రోజు ఆఫీస్‌కి కరెక్ట్ టైంకి వెళ్ళాలని కంగారుగా తయారైపోతున్నాడు.

"హమ్మయ్య! ఇక తయారవ్వడం పూర్తయింది" అన్నాడు గురునాధం.

అతని భార్య గురునాధాన్ని ఒకసారి పరిశీలించి చూసింది.

"కెవ్వ్...." అని అరిచింది కమల.

"ఏ వెధవ గోల ఏమైయింది?" విసుక్కున్నాడు గురునాధం.

"ఏమవ్వటం ఏమిటి మీ మతిమరుపుమండా! మీరు మీ ప్యాంట్ వేసుకోవడం మర్చిపోయారు" అంది కమల కళ్ళు మూసుకుని.

గురునాధం తలవంచుకుని కొంతసేపు సిగ్గుపడ్డాడు. "సిగ్గు పడింది చాల్లెండి ఇక ప్యాంట్ వేసుకుని రండి టైం అయ్యిపోతుంది".

ఆఫీస్ గుర్తుకు రాగానే మెరుపువేగంతో గురునాధం తన ప్యాంట్ వేసుకుని అతని భార్య ముందు ప్రత్యక్షమైపోయాడు.

ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా గురునాధం ఆఫీస్‌కి బయలుదేరాడు.

మరిచాను సుమా గురునాధం ఒక స్కూటర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు. గురునాధం తన స్కూటర్‌ని స్టార్ట్ చేసాడు. చాలాకాలం కనుక స్కూటర్ అతి కష్టం మీద స్టార్ట్ అయింది. భార్యకి టాటా చెప్పి గురునాధం స్కూటర్ మీద ఆఫీస్‌వైపు పరుగుతీశాడు. కొంత దూరం తరువాత స్కూటర్ ఆగిపోయింది.

## నవ్వుల కథల పోటీలో రెండో బహుమతి



గురునాధం ఎంత ప్రయత్నించినా స్టార్ట్ అవ్వలేదు. ఇక చేసేది లేక స్కూటర్‌ని మెకానిక్ దగ్గరకు అరమైలు దూరం తోసుకుంటూ వచ్చాడు. అక్కడ మెకానిక్ ఒకడు మాత్రమే వున్నాడు. గురునాధం వీడు నాకోసమే వున్నాడన్నంత ఆనందంలో "యా హూ" అని అరిచాడు. మెకానిక్ ఉలిక్కిపడి బోర్లా పడ్డాడు.

మెకానిక్ పైకి లేచి బట్టలకంటుకున్న దుమ్మును దులుపుకుని గురునాధం వైపుకి కోపంగా వచ్చాడు.

## పొందిన కథ

గురునాధం "ఏయ్ అబ్బి! నా స్కూటర్ స్టార్ట్ కావడం లేదు కాస్త చూడూ" అన్నాడు.

"వల్ నీయవ్వ! నేను నీ స్కూటర్ రిపేర్ చెయ్యను గాక చెయ్యను" అన్నాడు మెకానిక్.

"ఎందుకు?"

"నన్ను జడిపించి కింద పడేసింది కాక మళ్ళీ నీ స్కూటర్ రిపేర్ చెయ్యమంటావ్"

"అది కాదు మెకానిక్‌గారు, మీరు మంచోళ్ళు కదా స్కూటర్ బాగుచేసినందుకు నీకు డబ్బులు కూడా ఇస్తాను" అన్నాడు మెకానిక్‌కి ఆశ పుట్టేట్లా

నుకుంటూ గురునాథం.

"చల్ నీయవ్వ! డబ్బులివ్వకపోతే నేనేమన్నా ఫ్రీగా పనిచేస్తాననుకుంటున్నావా?" అన్నాడు మెకానిక్ కోపంగా.

"క్షమించండి మెకానిక్‌గారు ముందు స్కూటర్ బాగుచేయండి" అన్నాడు గురునాథం మెకానిక్‌ని ప్రతిమాలుతూ.

"సరే! దీని ప్రాబ్లెం ఏమిటి?"

"స్కూటర్ వెళ్తూ వెళ్తూ ఆగిపోయింది అదే నాకర్థం కావట్లేదు" అన్నాడు గురునాథం.

"రేపు గిట్లా వచ్చి నీ స్కూటర్ తీసుకుపో" అన్నాడు మెకానిక్.

"రేపే నామ్మోవ్..." అని మూర్ఛపోయాడు గురునాథం.

ఆ అరుపుకి అదిరిపడి బోర్లాపడ్డాడు మెకానిక్. పైకి లేచి బట్టలకంటుకున్న దుమ్ము దులుపుకుని నీళ్లు తెచ్చి గురునాథం ముఖం మీద జల్లాడు.

గురునాథం లేచి మెకానిక్ కాళ్లు పట్టుకుని గట్టిగా ఏడవసాగాడు.

"నన్ను క్షమించండి సాబ్! మీకు మూర్ఛరోగం ఉందని నాకు తెలియదు. అయినా నేనేమి పెద్ద పని చేసానని.. నీళ్లు తెచ్చి మీ మీద జల్లి లేపినందుకే కాళ్లు పట్టుకోవాలా" అన్నాడు మెకానిక్ జాలిగా.

"నాకేమీ మూర్ఛరోగం లేదు... నువ్వు నా స్కూటర్ రేపు ఇస్తానంటే కాస్త కళ్లు తిరిగాయ్ అంతే" అన్నాడు గురునాథం కోపంగా.

"మరి నా కాళ్ళెందుకు పట్టుకున్నావ్ సార్"

"అదా... హిహిహిహి... నువ్వు నా స్కూటర్ ఇప్పుడే రిపేర్ చెయ్యమని".

"కుదర్దుసార్! దీనిలో ఏమి డిఫెక్ట్ ఉందో తెలుసుకోవాలంటే ఒక రోజయినా పడుతుంది. కానీ మీరని సాయంత్రంలోగా ఇచ్చేస్తా" అన్నాడు మెకానిక్ బలవంతంగా కాళ్లను విడిపించుకుంటూ.

అందుకు సరేనని గురునాథం బస్టాండుకు బయలుదేరాడు.

అంతలో ఒక మనుషుల గుంపు రోడ్డుమీద అరుపులు కేకలు వేసుకుంటూ తనవైపు రాసాగింది. ఒకరిమీద ఒకరు ఎక్కి వస్తున్నారు. కాని ఆ గుంపులో నుండీ ఒక్కడూ బయటకు రావడానికి ఇష్టపడని విధంగా ఒకరికి ఒకరు హత్తుకుపొయ్యారు. ఆ మంద బస్‌స్టాప్ ముందు ఆగింది. బస్‌స్టాపులో వున్న నలుగురు ఐదుగురు ఆ గుంపులో వున్నవారిని గట్టిగా పీకలు పట్టుకుని వేలాడ సాగారు. కొంతసేపటికి ఆ గుంపు అతివేగంతో ముందుకు దూసుకుపోయింది.

గురునాథం అది ఏమిటో తెలియక విచిత్రంగా చూస్తూ ఉండిపోయాడు. అది ఏమిటో తెలుసుకుంటానికి పక్కనున్న ఒకాయనని అడగడానికి అతని దగ్గరకు వెళ్లాడు.

"ఏమండీ! ఇందాక వచ్చిందే అదేం ఊరేగింపు' ' అని అడిగాడు గురునాథం.

"ఊరేగింపా ఇక్కడికే ఊరేగింపూ రాలేదే" అన్నాడా వ్యక్తి. గురునాథం విచిత్రంగా ఆ వ్యక్తిని చూసి "అదేంటండీ? ఇందాక అంత పెద్ద ఊరేగింపు వెళ్తేనూ" అన్నాడు.

"ఊర్కోవయ్యా నేనేమన్నా గుడ్డోడినా?.... ఇక్కడికి ఏ ఊరేగింపూ రాలేదు" అని ఖచ్చితంగా చెప్పేసాడు.

ఎవరిని అడిగినా ఆ బస్టాపులో అదే సమాధానం ఇక తనదే పొరబాటనుకుని గురునాథం కూర్చున్నాడు.

కొంతసేపయ్యాక మళ్ళీ ఇంకో ఊరేగింపులాంటిదే వచ్చి బస్‌స్టాపు ముందు ఆగింది.

గురునాథం హుషారుగా పక్క వ్యక్తిని "మరి దీనిని ఏమంటారు ఊరేగింపు కాకపోతే" అన్నాడు.

ఆ వ్యక్తి కిందపడిపోయాడు. కళ్లు తిరిగి కాదు, కిందపడి నవ్వసాగాడు.

ఇంక ఆ బస్‌స్టాపులో వున్నవారందరూ నవ్వడం మొదలుపెట్టారు. గురునాథానికి మాత్రం ఏమీ అర్థం కాలేదు.

"అది ఊరేగింపని నీకెవరు చెప్పారు బాబు" అన్నాడు వస్తున్న నవ్వుని ఆపుకుంటూ ఆ వ్యక్తి.

"అది ఊరేగింపని వేరే చెప్పాలా చూస్తే తెలియదేమిటి?" అన్నాడు గురునాథం కోపంగా.

"బాబు అది హి హి హి హీ... హ ఊరేగింపు కాదు. నువ్వు ఈ ఊరికి కొత్తా"

"అవునండీ నిన్నే హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాను. ఈరోజే ఆఫీసులో జాయిన్ అవ్వడానికి వెళ్తున్నా" అన్నాడు గురునాథం.

ఆ వ్యక్తి గురునాథాన్ని చూసి మళ్ళీ క్రింద పడి నవ్వడం మొదలుపెట్టాడు.

గురునాథం ఆ వ్యక్తిని పైకి లేపి "ఇంతకీ ఆ ఊరేగింపుని ఏమంటారో చెప్పనేలేదు" అన్నాడు పళ్లు నూరుతూ.

"దానిని పదేపదే ఊరేగింపు అని హి హి హి... అమ్మో ఇక నవ్వలేను బాబోయ్ హ హ హీ... అనకు బాబు" గురునాథానికి ఒళ్లు మండిపోయింది

"ఎందుకు నాయనా అంత కోపం. నే చెప్తా కదా ఆ ఊరేగింపుని 'బస్సు' అని అంటారు" అని మళ్ళీ కింద పడిపోయి నవ్వడం మొదలు పెట్టాడు.

గురునాథం ఆశ్చర్యపోయాడు.

"మరి అది బస్సయితే అంతా జనమే కనబడుతున్నాడు. మరి బస్సెక్కడుంది" అన్నాడు గురునాథం.

"బస్సు ఇంకెక్కడుంటుంది. జనం పైన వుంటే బస్సు వాళ్ళ క్రింద వుంటుంది. హో హో




## మామూలు

"మావాడు పెద్దయ్యాక రౌడీ అవుతాడని ఎలా చెప్పగలరు?" అడిగాడు వంశీ.

"ప్రతి పిల్లాడి దగ్గరకి వెళ్ళి నెలకోసారి ఓ పెన్సిల్‌ని మామూలు కింద అడుగుతుంటేను..." చెప్పాడు టీచర్.

—పి.వి.మురళీకృష్ణ
(హైదరాబాద్)






## వివాదం

వివాదాస్పదంగా చిత్రాలు నిర్మించి వివరీతమైన పబ్లిసిటీ సంపాదించిన దర్శకుడు ఒక్క మణిరత్నమే. కాశ్మీర్ ఉగ్రవాదుల [illegible] ఆధారం చేసుకుని నిర్మించిన 'రోజా' అఖండ విజయం సాధించింది. రౌడీ నాయకులు, స్మగ్లర్ల గురించి తీసిన '[illegible]యకుడు', 'దళపతి' చిత్రాలో కో[illegible] ఆర్జించాయి. మత కల్లోలాలమీద నిర్మించిన బొంబాయి ఎంతటి సంచలన[illegible] రేపిందో అంతగా సంచులు నింపుకొంది. త్వరలో మణిరత్నం తమిళ టైగర్ల నేపథ్యంలో చిత్రం నిర్మించడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. అది కూడా వివాదాస్పదమైన సబ్జెక్టు కాబట్టి విజయం తథ్యం.

—కృష్ణాజీ



హిహి... హ".

ఇప్పుడు అర్థమైంది గురునాధానికి హైదరాబాదులో బస్సులో ఆఫీసుకి వెళ్తానంటే అతని మావగారు అతనికి స్కూటర్ ఎందుకు కొనిచ్చారో.

గురునాధం కిందపడి నవ్వుతున్నతనిని పైకి లేపి ఆఫీసుకెళ్ళే బస్సుల నెంబర్లు తెలుసుకున్నాడు.

అక్కగా అతని ఆఫీసుకి వెళ్ళే బస్సు వచ్చి ఆగింది. గురునాధం ఆ గుంపులో వున్న ఒకడి షర్టు పట్టుకుని వేళ్ళాడసాగాడు.

బస్సు కదిలింది. కొంతదూరం తరువాత బస్సులోనుంచి కేకలు వినిపించాయి "టికెట్ టికెట్..."

గురునాధం పట్టుకున్న చొక్కాని వదిలి చిల్లర కోసం జేబులో చెయ్యిపెట్టాడు. మరుక్షణం బస్సు నుండి గురునాధం వేరుచేయబడ్డాడు. చేతులు వదిలిన కారణంగా రోడ్డు మీద బోర్లా పడ్డాడు. వర్షాకాలం కనుక రోడ్డంతా బురద బురదగా ఉంది. గురునాధం బురదలో పంది పిల్లలా దొర్లుకుంటూ ఒక దగ్గరకొచ్చి ఆగిపోయాడు. ముందు ఏదో ఆటో కనిపించింది. బస్సులతో పేకులాట ఇక వీలుకాదని ఆటో ఆపాడు. ఆటోవాడు ఆటో దిగి "ఏందిబే! అడుక్కునే వాడివి నీకు ఆటో కావాల్సి వచ్చిందా?"అన్నాడు కోపంగా.

"నేను నీకు అడుక్కునే వాడిలా కనిపిస్తున్నానా. నేను ఆఫీసులో పనిచేస్తున్నాను. ఇప్పుడేదో బురదలో పడ్డాను కాబట్టి ఇలా వున్నాను... నాకు ఒక స్కూటర్ వుంది తెలుసా?" అన్నాడు గురునాధం గర్వంగా.

"ఫల్ ఫల్ ఏందీ నీకు స్కూటర్ వుందా అయితే నిన్నస్సలు తీసుకుపోను"

"ఎందుకు?"

"ఎందుకా! నీకు స్కూటర్ వుంది కాబట్టి నువ్వు స్కూటర్‌లో పోతావ్ అప్పుడు మా గిరాకీ తగ్గిపోతున్నట్లే గదా".

"అందుకు నేనేమి చెయ్యనయ్యా" అన్నాడు గురునాధం.

"నువ్వు నీ స్కూటర్ గిట్లా అమ్మేస్తే నిన్ను ఆటోలో తీసుకుపోతా" వీడితో అయ్యేటట్లు లేదు అని వదుచుకుంటూ ఆఫీసుకు వెళ్ళాడు.

అప్పటికే ఆఫీసుకి మూడు గంటలు లేట్ అయిపోయింది. జాయిన్ అయినరోజే ఆఫీసర్‌తో బాగా తిట్లు తిన్నాడు గురునాధం.

ఇంటికి వచ్చేటప్పుడు మెకానిక్ దగ్గరకు స్కూటర్ కోసం వెళ్ళాడు గురునాధం.

మెకానిక్ ఇంకా స్కూటర్ బాగు చెయ్యడంలోనే వున్నాడు. మెకానిక్‌కి స్కూటర్ రిపేర్ చేతకాలేదని గురునాధానికి స్కూటర్ ఇచ్చి,

"వల్ నీ యవ్వ! ఎక్కడిది సాలె? ఏం స్కూటర్ కొన్నావ్... ఈ స్కూటర్ ఇంక పనికిరాదు... దీనిని ఇనపముక్కలు కొనుక్కునే వాళ్ళకి అమ్మేయ్" అన్నాడు.

"నా స్కూటర్ నా ఇష్టం ఏమైనా చేసుకుంటా నీ కెందుకు" అని గురునాధం వెనక్కి తిరిగి స్కూటర్ తోసుకుంటూ పోతున్నాడు.

అంతలో గురునాధం కాళ్ళకి ఏదో అడ్డు తగిలి బోర్లా పడ్డాడు.

గురునాధం కాళ్ళలో కాళ్ళు పెట్టి పడేసింది మెకానిక్ "ఏందిబే! నీకు ఫ్రీగా పని చేస్తాననుకున్నావ్. పైసల్ తియ్ వల్ నీ యవ్వ" అన్నాడు మెకానిక్.

"అదేమిటి స్కూటర్ బాగు చెయ్యలేదుకదా మరి డబ్బులు దేనికి"

"నీ స్కూటర్‌ని పట్టుకుని పొద్దున్న నుండి ఎన్ని గిరాకీలు వదులుకున్నానో నీకు తెలుసాబే. ఫల్ తీయ్ పైసల్ తియ్..." అన్నాడు.

మెకానిక్‌కి ఓ వంద రూపాయలు ఇచ్చి స్కూటర్‌ని తోసుకుంటూ ఇంటికి వచ్చాడు గురునాధం.

స్నానం చేసి వరండాలో పేపర్‌లో మునిగిపోయాడు గురునాధం.

గురునాధం భార్య కమల అతని దగ్గరకు వచ్చి "అవునూ మీరు స్కూటర్‌ని తోసుకుంటూ ఇంటికి వచ్చారేంటి. ఉదయం పెట్రోలు కొట్టించడం మర్చిపోయారా" అంది.

అది వింటూనే గురునాధం "వామ్మో... ఓరి దేవుడో... మర్చిపోయాన్రో... దేవుడా" అంటూ మూర్ఛపోయాడు.

ఎందుకు మూర్ఛపోయాడనుకుంటున్నారా తిమరుపుతో కేవలం స్కూటర్‌లో పెట్రోల్ కొట్టించడం మర్చిపోయినందుకు. అన్ని తిప్పలు పడితే ఎవ్వరైనా అంతే మరి...

★



## గొప్ప

"ఏంటీ! మీ ఆయన కోసం జనం క్యూలో నిలబడి పడిగాపులు కాస్తుంటారా?"


"అయితే మీ ఆయనన డాక్టరో, యాక్టరో అయి వుంటాడు అవునా!"


"కాదు"

"మరి?"

"సినిమాహాల్లో బుకింగ్ క్లర్క్"

—పణితి విజయ్ ప్రకాష్
(చిలకలూరిపేట)





## జాక్సన్

మైకేల్ జాక్సన్ పాటలు వింటే పందులు పారిపోతున్నాయట! కర్నాటకలో ఒక రైతు సాయంత్రం పూట పొలానికి షికారుగా వెళ్ళి స్టీరియో ఆన్ చేశాడుట. స్టీరియోలో మైకేల్ జాక్సన్ సంగీతం వెలువడగానే ఆ పొలంలో ఉన్న పందులు భయపడుతూ దూరంగా పారిపోయాయి. ఈ పందుల సమస్య తరుణోపాయం ఏమిటి అని బాధపడుతున్న రైతుకు జాక్సన్ పాటలు పరిష్కారం చేశాయి. జాక్సన్ పాటలతో కోతులను కూడా తరిమికొట్టాలని ఆ రైతు ఆలోచిస్తున్నాడు. ఇక వాళ్ళ స్టీరియోలో జాక్సన్ సంగీతం రైతుల పాలిట వర ప్రసాదం అని చెప్పాలి.

—

